# మూగవోయిన మానసం

రచన:
శ్రీ. చిల్లా సత్యనారాయణ రెడ్డి.

'మురళీ! కొత్త వదినొస్తొందోయ్ నీకు! అప్పుడు నన్ను మర్చిపోతావు గాబోలు'

జాలిగా చూసింది జానకి.

ఆ మాటతో అదిరిపడిన మురళి తలెత్తి చూశాడు.

అతని కంఠా అగమ్యంగా వుంది.

'అతను విన్నది నిజమా?' అన్న సందేహం అతన్ని ఒక్క క్షణం ఆలోచనా సంద్రంలో ముంచెత్తింది.

అతని దీనపరివదనంలో భావాలు వెతుక జూస్తున్న జానకి మనసు జాలితో నిండిపోయింది.

అతని వెలితనానికి పెదవులమీద మందహాసం లాస్యం చేసింది.

'మరింత అమాయకుడవైతే ఎలాగోయ్! చెప్పు! రేపు మా చెల్లె వొచ్చిందంటే ఎంత ఏడిపిస్తుందో ఏమో? అయినా ఇంతదాకా తల్లిలేని లోటు తీర్చగలిగాను బాబూ! నాపాప విశాల ఎంతో నువ్వూ నాకంతే!'

ఆమాటలంటుంటే ఆమె కంఠం సన్నగా వణికింది.

మురళి పసి హృదయం వెన్నలా కరిగిపోయింది.

'అసలు వదినలాంటి మంచిమనసు ఎందరికుంటుంది? యీ ప్రపంచంలో వదినలాంటి వాళ్ళుంటారా? ఆమె తనకు భగవంతుడు ప్రసాదించిన వరం! ఆమె ఆప్యాయతలో ఆదరణలోను మాతృత్వాన్ని చవిచూస్తున్నాడు. నిజంగా తనకు అమ్మలేని కొరత వదినతీర్చింది. వదిన 'దేవత!'

ఆ భావన రాగానే అతని హృదయం ఝల్లుమంది.

'అయినా యింత మంచి వదినను, యిటువంటి ఉత్తమురాలిని ఎంతగా హింసిస్తాడు అన్నయ్య! త్రాగిన మైకంలో యింటికొచ్చి చితక బాదినపుడు వంచిన తలెత్తదు వదిన. వల్లెత్తుమాటకూడ అనదు. నిజంగా మనసులో ఎంత బాధపడుతుందో ఏమో? పాపం! భగవంతుడా! వదిన కింత అన్యాయమా? కాపాడు తండ్రీ!'...

అనుకోకుండా కన్నీళ్ళు అతని చెంపలు మీదుగా

M/S V
P. B. Ne

అతను కన్నీళ్ళు తుడుచుకోవటానికి ప్రయత్నించలేదు.

'అయినా అతని ఆగడాలకి హద్దూపద్దూ లేకండా పోతోంది. చీట్లాడటంతో ప్రారంభిస్తే పోట్లాటతో ముగించుకొస్తాడు. యింకా ఏం అఘాయిత్యాలు చేస్తాడో? ఏమో? పైగా వదినను కాదని మరోదాన్ని తీసుకొస్తాడా? ఎలా తీసుకొస్తాడో నేనూ చూస్తాను? యింత నీచానికి దిగజారి పోతాడని అనుకోలేదు. నాన్నగారే బ్రతికుంటే యిలా జరగనిచ్చేవారా? యితనిలా హద్దూపద్దూ లేకండా ప్రవర్తించేవాడా?'

మురళి హృదయంలో కల్లోలం తుఫానులా రేగింది.

కళ్ళవెంట కన్నీళ్ళు ధారగా కారుతున్నాయి.

అతని కన్నీటినిచూచి సహించలేని జానకి మాతృహృదయం ఆవేదనతో పొంగిపోయింది.

× × ×

ఆనాడు___

అనంతమయిన ఆకాశంలో మబ్బులు నీలి నీడలు పరుచుకున్నాయి.

దివిటీల్లా వెలిసే చుక్కలు చీకటికి దారిచూపుతున్నాయి.

తల్లి ప్రేమలా చల్లగా చిరుగాలి!

ప్రకృతి మూగవోయినట్లుంది.

ఆ యింటిలో మట్టిగోడలమధ్య మంచం. చీకటిని పారద్రోలాలని ప్రయత్నించే చమురు దీపం. ఏపక్క దండెంమీద ఆరవేసిన చింకిబట్టలు. కాలువిరిగిన కుర్చీ, చిందర వందరగా వున్న సామాన్లూ గదిలో విషాధ వాతావరణాన్ని సూచిస్తున్నాయి.

మంచంమీద జ్వరంతో తీసుకుని చావు బ్రతుకుల మధ్య పడి విశాల! ఆరేళ్ళ పాప!! జానకి చిన్నారి దీపం! ఆశల ప్రతిరూపం!!!

వర్షిస్తున్న కళ్ళతో ఆవేదన నింపుకుని... పస్తులు పడి కన్నతల్లి ఎందరి దేవుళ్ళకి మొక్కుకుందో తన పాపకి నయమవ్వాలని. నలుగురి పిల్లల్లా ఆడుతూ పాడుతూ తిరుగుతూ తమగృహం నవ్వుల కేరింతల దేదీప్యమానం చెయ్యాలని?

భగవంతుడు ఆమెతో పరీక్ష పెట్టినట్లున్నాడు.

ఆపదల్లో అల్లాడే ప్రాణుల్ని చూసి నవ్వుకుంటాడు గాబోలు ఆయన!

అతి దయా స్వరూపుడట! కారుణ్యమనే సాగరము వంటి వాడట!!

కాపాడుతాడో? లేదో!

'పాలముంచినా నీటముంచినా నీదే భారం దేవా!? అనాథులం! కాపాడు తండ్రీ!'

మూలన కూర్చున్న మురళి హృదయం బాధగా మూల్గింది.

గడచిన రెండు రోజులయి రోగికి ఏ ఆదరువూ లేదు.

'యింట్లో యిన్ని గింజలయినా లేవు. జావకాసివ్వటానికయినా! పొరుగువాళ్ళని నోరుపడిచి అడిగినా ప్రయోజనం లేకపోయింది. వారి దగ్గర తీసుకున్నవి తిరిగి యివ్వటమే పడలేదు. చేతిలో కాణీలేదు. అడగ అడగటానికీ, ఆదుకోటానికీ తమకి నా అన్నవారెవరూ లేరు. అందరి దగ్గిరా చేబదుళ్ళు తీసుకున్నమాట నిజమే! తిరిగి తీర్చటం ఎలా? దుకాణంవాడి పద్దు పెరిగిపోయింది. సరుకులు అరువివ్వడట. నిజమే! ఆతనుమాత్రం ఎక్కణ్ణుంచి తెస్తాడు. తన పరువు నిలబెట్టుకోవాలిగా? యిక పాలవాడి బాకీ, కాబూలివాడి వడ్డీ తప్పనిసరి! యింటద్దె యివ్వలేదని యిల్లు ఖాళీ చెయ్యమంటున్నారు. వాళ్ళ కాళ్ళమీద పడితే పది రోజులు గడువిచ్చారు. యిలోపుగా చేతికి పైకం అందితే బావుంటుంది. నగలన్నీ తాకట్టులో వున్నాయి. అమ్ముకోవటానికి గిన్నీ చెంబుమించి యింట్లో ఏమున్నాయి? మురళి చదువెలా సాగుతుందో? అత్తయ్య చచ్చిపోతూ మురళిచెయ్యి తన చేతిలోవుంచి మరీ పోయింది. మురళి పెద్దవాడయితే తమని ఆదుకుంటాడు. పాప విశాల మాటేమిటి? మృత్యు ముఖంలోంచి తప్పించటం ఎట్లా? డాక్టరు ఫీజు యివ్వందే రాడే? ఆస్పత్రి రంగునీళ్ళుపట్టడంతో ఎక్కువయిందేకాని దిక్కుమాలిన జ్వరం తగ్గుముఖం పట్టందే? ఏం చేయటం భగవంతుడా?'...

జానకి హృదయం సముద్రంలా ఘోషించింది.

'ఆడది తను. అబల! ఎన్నటికయినా తట్టుకో గలదు. [భ]ర్తచూస్తే పదిహేనురోజులయి పనిమానేసి యింటి [ప]ట్టున కూర్చున్నాడు. తను అప్పుచేసి …ళ్ళులిచ్చిన వాడు పనిలోకి ప్రవేశిస్తాడు లేకుంటే మొండికేసి యింటిపట్టునే వుంటాడు. జయపూర్ బస్సులో పని చేస్తాడన్నమాటే గాని ఒకనాడు తృప్తిగా జీవించింది లేదు. ఆ బస్సు పాతది. మూడు రోజులు తిరిగితే ఆరు రోజులు పడుకుంటుంది. యిక పోతే అతనికి లేని దుర్వ్యసనమంటూ లేదు. చెప్పి చెప్పి విసుగేసి చెప్పటం మానుకుంది తను. ఎంత చెప్పీ ఏం ప్రయోజనం? మనిషికి ఆ మాత్రం యింగితజ్ఞానం లేనపుడు. ఒకరిని సంస్కరింప చెయ్యాలనుకున్నపుడే నిజంగా సమస్య ఏర్పడి తీరుతుంది. ఎవరి మంచి చెడ్డలు వాళ్ళు తెలిసికుంటేనే అందంకాని, ఒకరు చెబితే ఎంత? చెప్పకుంటే ఎంత? చెప్పినంతలో మార్పు ఎంతమందిలో తీసుకు రాగలం? అని జానకి తర్కించుకునేది తనలో కాని—

చూస్తూ ఏ స్త్రీమాత్రం తన భర్త పతనాన్ని తను స్వయంగా కోరుకుంటుంది?

చేసేది లేక నిట్టూర్చటం తప్పిస్తే ఏం చెయ్యలేక పోతుంది జానకి.

మంచంపక్క యింతసేపూ దిగులు ముఖం వేసుకు కూర్చున్న మురళి, పరిస్థితి విషమించటంతో యిక ఓపిక పట్టలేక అక్కణ్ణుంచి భారంగా కదిలాడు.

---

కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితము 1938

| | |
|---|---|
| విడి ప్రతి | ... 25 పై |
| సంవత్సర చందా | ... రూ. 4-00 |

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, మరియు స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోను దొరుకుతుంది.

యీరోజు అతను తిరగని ప్రదేశం అంటూ లేదు. నోరు విడిచి ఎందర్ని అడగాలో అందర్నీ అడిగాడు. ప్రయోజనం లేకపోయింది.

అతని అమాయక హృదయం తీరని బాధతో అలమటించి పోతుంది.

మనసు రెక్కలు తెగిన పక్షిలా గిలగిల తన్నుకుంటే—'ఏ ముఖంపెట్టుకుని తిరిగి యింటికి వెళ్ళేది భగవంతుడా? యీమాత్రం సాయం చెయ్యవే నా ప్రభూ! యీ ఆపద గట్టెక్కించు. మా పాపని దక్కించు, అంతకన్నా యింకేమీవద్దు' అని ప్రార్థించాడు. అతనికి తెలిసిన డాక్టరు ఒకాయనవుంటే అతని దగ్గిరికి పరుగెత్తి కాళ్ళమీద పడ్డాడు. పరిస్థితంతా వివరించి జాలి కలిగేలా ప్రార్థించాడు. పాపం డాక్టరు హృదయం కరిగి పోయింది. వెంటనే అతను పాపని చూడటానికి అంగీకరించాడు.

మురళి డాక్టరు గారిని వెంటబెట్టుకుని యింటికి బయల్దేరాడు.

జానకి వారి రాకతో ఆశగా పిచ్చి చూపులు చూస్తోంది.

మంచంమీద పాప వెళ్ళరుగని స్థితిలో వుంది.

డాక్టరు పాప పడుకున్న మంచం దగ్గరకు వచ్చాడు.

జానకి ముఖం ఆశతో విప్పారింది.

పక్కకి వదిగి నిల్చుంది.

పాపవంటిమీద కప్పిన పాత దుప్పటి తొలగించి డాక్టరు పాపని కదిపి చూశాడు.

అంతే!

అతని ముఖం వేపు ఆశగా చూస్తున్న జానకి, మురళి వేపు తిరిగి 'లాభంలేదు ప్రాణంపోయి చాలసేపయింది.' అని తిరుగుముఖం పట్టాడు.

ఆ మాటలువిన్న మురళి స్థాణువైపోయాడు.

జానకి పిచ్చిదానిలా అరిచి పాప మృతదేహంపై వాలి పోయింది.

MOTORS SEI PUMPS





- Excellant Performance
- Low Current Consumption.
- Long Life.

OUR RANGE OF PRODUCTS

- Electric Motors, Single Phase ¼ H. P. to 2 H. P. 3 Phase ½ H. P. to 20 H. P.
- Centrifugal Pumps
- Domestic Pumps
- Monoblock Sets (3 H.P to 10 H.P)

MANUFACTURERS

SOUTHERN ENGINEERING INDUSTRIALS

343, AVANASHI ROAD : : COIMBATORE-18.

Branch : 30, THAMBUCHETTY STREET, MADRAS-1

P. B. No